నవరోజు రాగం      ఆది తాళం

పల్లవి
వినవే తరుణీమణీ శ్రీరాముని వినుతగుణస్తోముని సుచరిత్రము

అనుపల్లవి
ఘనమై షడృతుఫలసుమ శోభనమై రాజితబహువిహగస్వనమై
జితనందనమై మునిధనమై నరసురమనోసురంజనమై
తగునగస్త్యుని తపోవనమినకుల పతి గని మెచ్చి
సుతీక్షణ నీ గురునకు మా రాక దెలుపుమనె

చరణం-౧
స్వామీ మహాప్రసాదమని సుతీక్షణుడగస్త్యుని డాయజనిమ్రొక్కి
అహొ మాహాత్మ సీతాలక్ష్మణులతో రాముడిటకు వచ్చినాడనిన
మౌని యా మాటవిని హెచ్చి యెదురేగి హరికి శ్రీమీర నర్ఘ్యమిచ్చి
తోడితెచ్చి రామా యంబుజకులాయతాబ్దిసోమా నీలవారివాహస్తోమా
శ్యామా శ్రీరామా హృదయాభిరామా సంగరభీమా పాలకడలికడ
నజుచే మునుప్రార్థితుడవై దశరథునినోముపంటవై పుట్టితివనినుతించె